# ఎస్‌ఆర్‌ఎంసీలో వెన్నెముక చికిత్సా కేంద్రం

**టీనగర్, న్యూస్‌టుడే:** నగరంలోని రామచంద్ర మెడికల్ సెంటర్‌లో అంతర్జాతీయ స్థాయి వసతులతో ఏర్పాటైన ఎండోస్కోపి, మైక్రోస్కోపి వెన్నెముక చికిత్సా విభాగ కేంద్రాన్ని ప్రముఖ వైద్యుడు, అమెరికాలోని వెల్ కెన్నిస్టోన్ వైద్యశాల ప్రధాన నిర్వాహకుడు తపాన్ దప్తారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... నరాలు, కండరాలకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా వెన్నెముక సర్జరీ విధానం ద్వారా రోగికి చికిత్స అందించవచ్చన్నారు. చికిత్స అందించే వారికి తగిన శిక్షణ, అత్యాధునిక వసతులతో కూడిన పరికరాలు అవసరమన్నారు. శ్రీ రామచంద్ర ఉన్నత విద్య, పరిశోధనా కేంద్రం ఉప కులపతి విజయరాఘవన్, ఎస్‌ఆర్‌ఎంసీ స్పైన్ సర్జరీ విభాగ క్లినికల్ సర్వీసెస్ హెడ్ కార్తిక్ కైలాష్ తదితరులు పాల్గొని చికిత్సా విధానంపై ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న తపాన్ దఫ్తారి